MA-TEL-12802

ఎం.ఏ తెలుగు

మొదటి సంవత్సరం సెమిస్టర్ -1

కోర్సు - 2

ప్రాచీన సాహిత్య చరిత్ర

"మనం నాగరికత సమకూర్చిన వస్తుగత ప్రయోజనాలైనా వదులుకోవచ్చునేమో గానీ, సర్వోత్కృష్టమైన విద్య అందించే ఫలాలను సంపూర్ణంగా అనుభవించే అవకాశాలను, హక్కును మాత్రం కోల్పోకూడదు.

- డా.బి.ఆర్. అంబేద్కర్

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్ - తెలంగాణ

2025

సంపాదకులు

ఆచార్య సాగి కమలాకర శర్మ
తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం
హైదరాబాద్, తెలంగాణ

సహ సంపాదకులు & సమన్వయకర్త

ఆచార్య ఎన్. రజని
అధ్యక్షులు, తెలుగుశాఖ
డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక
విశ్వవిద్యాలయం
హైదరాబాద్, తెలంగాణ

సమన్వయ సహకారం

డా. మహేందర్ బర్ల
తెలుగుశాఖ
డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక
విశ్వవిద్యాలయం
హైదరాబాద్, తెలంగాణ

డా. శంకర్ అనంత
తెలుగుశాఖ
డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక
విశ్వవిద్యాలయం
హైదరాబాద్, తెలంగాణ

ముఖచిత్రం : జి. వెంకటస్వామి

ప్రచురణ : 2025

ISBN :

పాఠ్యభాగ బృందం

ఆచార్య సాగి కమలాకర శర్మ (1, 9, 11, 18 భాగాలు)
అధ్యక్షులు, తెలుగుశాఖ,
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

ఆచార్య గంపా వెంకటరామయ్య (3వ భాగం)
భారతీయ భాషా సాహిత్యాల అధ్యయన శాఖ,
ఢిల్లీ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ.

ఆచార్య వి. త్రివేణి (17వ భాగం)
తెలుగుశాఖ, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం,
హైదరాబాదు.

ఆచార్య కాకునూరి సూర్యనారాయణ మూర్తి (19వ భాగం)
తెలుగుశాఖ, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాదు.

డా॥ ఎస్. రఘు (6వ భాగం)
తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

డా॥ సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి (20వ భాగం)
అధ్యక్షులు, తెలుగుశాఖ,
తెలంగాణ విశ్వవిద్యాలయం, డిచ్‌పల్లి, నిజామాబాద్.

డా॥ దహగాం సాంబమూర్తి (8,12 భాగాలు)
విశ్రాంత అధ్యాపకులు, హనుమకొండ.

డా॥ గండ్ర లక్ష్మణ రావు (15వ భాగం)
విశ్రాంత అధ్యాపకులు, కరీంనగర్.

డా॥ సంగనభట్ల నరసయ్య (4వ భాగం)
విశ్రాంత ప్రాచార్యులు,
శ్రీలక్ష్మీనరసింహస్వామి కళాశాల, ధర్మపురి.

శ్రీ గురిజాల రామశేషయ్య (13,14 భాగాలు)
విశ్రాంత అధ్యాపకులు, హైదరాబాదు.

డా॥ బి. జయరాములు (16వ భాగం)
విశ్రాంత అధ్యాపకులు, హైదరాబాదు.

డా॥ బి. మనోహరి (2వ భాగం)
శాసన పరిశోధకులు, హైదరాబాదు.

డా॥ అట్టెం దత్తయ్య (5,7,10 భాగాలు)
అధ్యక్షులు, తెలుగుశాఖ,
శ్రీ వేంకటేశ్వర కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం.

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించుకోదలుచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతిని పొందాలి.

ఈ పాఠాలు డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం పాఠ్య ప్రణాళికలో భాగం పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకంలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకడమిక్) డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం. జూబ్లిహిల్స్
హైదరాబాదు- 500033.

Lr. No.

Printed at

ఖండాలు - భాగాల క్రమం

ఖండం - 1 : సాహిత్య చరిత్ర ప్రారంభం, ప్రాచీన సాహిత్య అధ్యయనం, అవసరం **1**

భాగం-1 ప్రాచీన సాహిత్య అధ్యయన అవసరం 3

భాగం-2 మౌఖిక, లిఖిత, శాసన సాహిత్యం 11

భాగం-3 సాహిత్య చరిత్ర - యుగవిభజన 27

భాగం-4 ప్రాఙ్నన్నయకాల భాష, సాహిత్యం 40

ఖండం - 2 : ఇతిహాస పురాణ యుగం **57**

భాగం-5 భారత కవులు 59

భాగం-6 శివ కవులు 70

భాగం-7 రామాయణ కవులు 90

భాగం-8 ఇతిహాస పురాణ యుగ సాహిత్య వికాసం 99

ఖండం - 3 : కావ్య యుగం **107**

భాగం-9: శ్రీనాథుడు 109

భాగం-10: కథాకావ్యాలు 126

భాగం-11: పోతన 136

భాగం-12: కావ్య యుగ సాహిత్య వికాసం 147

ఖండం - 4 : ప్రబంధ యుగం **157**

భాగం-13: ప్రబంధం లక్షణాలు, రకాలు 159

భాగం-14: అష్టదిగ్గజ కవుల ప్రబంధాలు 170

భాగం-15: తెలంగాణ ప్రబంధాలు 192

భాగం-16: ప్రబంధ యుగ సాహిత్య వికాసం 212

ఖండం - 5 : పద సాహిత్య యుగం **223**

భాగం-17: పద సాహిత్యం 225

భాగం-18: శతక సాహిత్యం 252

భాగం-19: యక్షగానం 272

భాగం-20: వచన రచనలు 280

ఖండం-2 : భాగం - 5 : తెలుగు భారత కవులు

విషయక్రమం

5.0. ఉద్దేశం

5.1 ప్రవేశిక

5.2 సూచనలు

5.3. నన్నయ

5.3.1. ప్రసన్న కథా కలితార్థ యుక్తి

5.3.2. అక్షర రమ్యత

5.3.3. నానారుచిరార్థ సూక్తి నిధిత్వము

5.3.4. నన్నయ అనువాద విధానము

5.3.5. నన్నయ కావ్య శిల్పం

5.4. తిక్కన

5.5. ఎఱ్ఱన

5.6. ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాం

5.7. మాదిరి పరీక్షా ప్రశ్నలు

5.0. ఉద్దేశం

+ ఈ పాఠం చదివిన తర్వాత మీరు ఈ కింది అంశాలను వివరించగలుగుతారు.

+ సంస్కృత మహా భారతం గురించి సంక్షిప్తంగా తెలుసుకుంటారు.

+ మహా భారతం మూల రచయిత ఎవరు? అందులో ఎన్ని పర్వాలున్నాయి? తెలుగులో అనువాదం చేసుకోవడానికి కారకులు ఎవరు వంటి విషయాలను నేర్చుకుంటారు.

+ తెలుగు భారత అనువాదకులు ఎవరు? వారి రచనా విధానం, అనువాద పద్ధతులను అధ్యయనం చేస్తారు.

5.1. ప్రవేశిక

మహేతిహాసం మహాభారతం. సంస్కృతంలో వేదవ్యాసుడు రాసాడు. సంస్కృత భారతంలో వంద పర్వాలున్నాయి. పర్వం అంటే చెరుకు గడ. అదే వ్యాసుడు రాసిన భాగవతంలోని భాగాలను స్కంధాలు అన్నాడు. సంస్కృత మహాభారతం లక్షశ్లోక పర్యంతమైన బృహద్గ్రంథం మహాభారతం. ఇతిహాసగౌరవం పొందింది. పంచమ వేదంగా ప్రసిద్ధి పొందింది. దీన్ని తెలుగులోకి అనువదించడం చాలా కష్టం. అయినా నన్నయ ఆ పనికి పూనుకొన్నాడు. రాజరాజ నరేంద్రుని అభీష్టం మేరకు తానా పనిని చేశానని కావ్యావతారికలో వినయంగా చెప్పుకొన్నాడు. రాజరాజ నరేంద్రుని కోరిక ఒక్కటే నన్నయను ప్రేరేపించలేదు. నన్నయకు కూడా మహాభారతం పట్ల అపార గౌరవం ఉంది. సంస్కృత భారతం మొత్తాన్ని తెలుగులో పద్దెనిమిది పర్వాలుగా అనువాదం చేస్తే